గంగమ్మ తల్లి గుడి హుండీ చోరీ

డోర్నకల్, ఏప్రిల్ 10: మండలంలోని చిల్కోడు గ్రామ సమీపంలో ఉన్న గంగమ్మ తల్లి గుడిలో హుండీ చోరీ జరిగింది. ఎస్సై సంతోశ్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం రాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గుడిలో చొరబడి హుండీ పగులగొట్టి రూ.30వేల నగదు చోరీ చేశారు. ఆలయ కమిటీ సభ్యుడు నూకాల ఉపేందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మనస్తాపంతో ఒకరి ఆత్మహత్య

ఉపేందర్ (ఫైల్)

గార్ల, ఏప్రిల్ 10: భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపానికి గురై వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన గార్ల పట్టణం లోని తహసీల్దార్ బజార్‌లో బుధవారం జరిగింది. ఏఎస్సై రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన నోముల ఉపేందర్(47) భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపానికి గురై ఇంట్లో దూలానికి ఉరేసుకున్నాడు. ఈ విషయాన్ని సూసైడ్ నోట్‌లో రాసి ఆత్మహత్య చేసుకున్నాడు. మద్యానికి బానిసై భార్యతో గొడవ పడేవాడు. కుటుంబ సభ్యులు ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తల్లి కమలమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జై భారత్ కమిటీ సభ్యులు

ఎన్నికల్లో డబ్బుకు ఆశపడితే ఐదేళ్లు అధోగతే

జై భారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్జాసి లోక్‌నాథ్ ■ పోస్టర్ల ఆవిష్కరణ

తొర్రూరు, ఏప్రిల్ 10: ఎన్నికల్లో రాజకీయ నాయకులు ఇచ్చే డబ్బుకు ఆశపడితే ఐదేళ్ల పాటు మోసపోవడమేనని జై భారత్ జాతీయ కార్యదర్శి ఖదిజ్జాసి లోక్‌నాథ్ అన్నారు. బుధవారం డివిజన్ కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ముందు ఉన్న పూలే విగ్రహం వద్ద 'ఓటు అమ్ముకోవద్దు, డబ్బుకు, మద్యానికి ఓటు అమ్ముకుంటే బతికున్నా శవంతో సమానం' అని ముద్రించిన పోస్టర్లను జిల్లా నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ పార్టీలతో సంబంధం లేకుండా పోటీ చేసే అభ్యర్థుల నైతికవర్తన, అర్హత, నిబద్ధత, సమర్థత తదితరాలను చూసి ఎన్నుకోవాలని సూచించారు. నాయకులు విసిరే డబ్బుకు ఆశ పడుతున్నామంటే భవిష్యత్తులో వారు పాల్పడే అవినీతికి మనమే లైసెన్స్ ఇచ్చినట్టవుతుందన్నారు. జై భారత్ రాష్ట్ర కమిటీ ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, ఎస్టీ పోరాట వేదిక రాష్ట్ర అధ్యక్షుడు శ్రీను నాయక్, ఎస్సీ పోరాట వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు మధు మాదిగ, వడ్లకుండ యాకన్న, వెల్తూరి పూర్ణచందర్, సిద్దు, రాజేందర్, కే కుమార్, అజయ్ పాల్గొన్నారు.

రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న గ్రామస్తులు

రోడ్డు నిర్మాణ పనుల ఆలస్యంపై నిరసన

చిన్నగూడూరు, ఏప్రిల్ 10: రోడ్డు నిర్మాణ పనుల ఆలస్యంపై ఉగ్గంపల్లి గ్రామస్తులు బుధవారం రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు. గ్రామస్తులు రామచంద్రు, యాకయ్య మాట్లాడుతూ ఉగ్గంపల్లి–మరిపెడ రహదారిలో కొంతకాలం క్రితం తారు రోడ్డు వేశారని, సదరు కాంట్రాక్టర్ గ్రామంలో సుమారు వంద మీటర్లు కంకర వేసి తారు వేయకుండా వదిలేశాడని తెలిపారు. దీంతో పాదాచారులు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. గ్రామం మధ్యలో రోడ్డు అసంపూర్తిగా వదిలి వేయడంతో కంకర, దుమ్ము దూళితో పరిసర ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నట్లు తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి పెండింగ్ వర్క్ తక్షణమే పూర్తిచేయాలని కోరుతున్నారు. బుచ్చిమల్లు, రమేశ్, చారి ఉన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

నిత్యావసర సరుకులు అందజేస్తున్న వాట్సాప్ గ్రూపు సభ్యులు

గార్ల, ఏప్రిల్ 10: పెద్ద కిష్టాపురం గ్రామానికి చెందిన గుగులోత్ యువరాజ్ నెల రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురయ్యాడు. గ్రామానికి చెందిన హెల్పింగ్ హ్యాండ్ వాట్సప్ గ్రూపు సభ్యులు రూ. 10 వేల విలువైన నిత్యావసర సరుకులు, 50కేజీలు బియ్యం, 5కేజీల నూనె, దుప్పట్లు బుధవారం అందజేశారు. వాట్సాప్ గ్రూపు సభ్యులు భూక్యా హరినాయక్, ధరావత్ భీమ్ సింగ్, గంగావత్ అరుణ్, సర్వర్ పాషా తదితరులు పాల్గొన్నారు.

గ్రాడ్యుయేషన్ డే

తొర్రూరు, ఏప్రిల్ 10: డివిజన్ కేంద్రంలోని శ్రీనలంద పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే జరిగింది. 5వ తరగతి పూర్తయిన సందర్భంగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ మాట్లాడుతూ ప్రాథమిక విద్యాభ్యాసం పైచదువులకు పునాది వంటిదన్నారు. ఏజీఎం రాంకీ, మహేశ్, శ్రీహరి, అకాడమిక్ డీన్ డి.యాకన్న, శ్వేతారెడ్డి, ప్రోగ్రాం ఇన్‌చార్జి సువర్ణ పాల్గొన్నారు.

దగ్ధమైన డ్రిప్ పైపులు

డ్రిప్ పైపులు దగ్ధం

తొర్రూరు, ఏప్రిల్ 10: వ్యవసాయ మార్కెట్ సిబ్బంది నిర్లక్ష్యంతో పట్టణంలోని దుబ్బాతండాకు చెందిన రైతు ధరావత్ శ్రీనివాస్ వ్యవసాయ భూమిలో ఉన్న డ్రిప్ పైపులు దగ్ధమయ్యాయి. బాధితుడు శ్రీనివాస్ కథనం ప్రకారం.. వ్యవసాయ మార్కెట్‌కు ఆనుకుని తన వ్యవసాయ భూమి ఉండగా, మార్కెట్ పక్కన చెత్తాచెదారం ఉండటంతో సిబ్బంది నిప్పంటించి వెళ్లిపోయారు. దీంతో పక్కనున్న సుమారు రూ.1లక్షా 50వేల విలువైన డ్రిప్ పైపులు కాలి బూడిదైందని వాపోయారు. అధికారులు స్పందించి జరిగిన నష్టాన్ని గుర్తించి ఆదుకోవాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

SepTeK

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు.
Cont: 9849145043.
NTW-323227

WANTED

jobs Apply Now!

★ హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-311823-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
WARANAGAL
9182777556
9182777557
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

మార్కెట్‌లో మిర్చి రైతుల ఆందోళన

మార్కెట్ కార్యాలయం ఎదుట బైఠాయించిన రైతులు

రైతులు, వ్యాపారులతో చర్చలు జరుపుతున్న అధికారులు

ధర తగ్గించారని కేసముద్రం మార్కెట్ కార్యాలయ ముట్టడి

కేసముద్రం, ఏప్రిల్ 10: మార్కెట్‌లో మిర్చి ధర తగ్గించారంటూ రైతులు బుధవారం ఆందోళనకు దిగారు. కేసముద్రం మార్కెట్ కార్యాలయాన్ని ముట్టడించారు. రైతులు మిర్చి బస్తాలను పెద్ద సంఖ్యలో మార్కెట్‌కు విక్రయానికి తీసుకువస్తున్నారు. బుధవారం మిర్చి క్వింటాల్‌కు కనిష్ట ధర రూ.9వేలు, గరిష్ట ధర రూ.15వేలు పలికింది. మహబూబాబాద్, వరంగల్, ఖమ్మం మార్కెట్లలో రూ.15వేల నుంచి రూ.20వేల వరకు పలికిందని తెలుసుకున్న రైతులు కేసముద్రం మార్కెట్‌లో ఆందోళనకు దిగారు. వ్యాపారులు కుమ్మక్కై కావాలనే ధరలు తగ్గిస్తున్నారని ఆరోపించారు. మార్కెట్ కార్యాలయం ఎదుట ఆందోళన చేసి, మార్కెట్ కార్యాలయాన్ని ముట్టడించారు. తేమశాతం తక్కువగా, మంచి నాణ్యతగా ఉన్నప్పటికీ వ్యాపారులు ధరలు తగ్గించాని రైతులు ఆరోపించారు. ఒకరిద్దరు రైతుల మిర్చికి ఎక్కువ ధర పెట్టి, మిగతా వారికి ధర పూర్తిగా తగ్గిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ధరకు అమ్మితే కూలీలకు ఇచ్చిన డబ్బులు కూడా వచ్చే పరిస్థితి లేదని అంటున్నారు. మార్కెట్లో మిర్చి రైతులు ఆందోళన చేస్తున్న విషయాన్ని తెలుసుకున్న మార్కెటింగ్ శాఖ డీఎన్ఓ వెంకటరెడ్డి, సీఐ సర్వయ్య ఘటనా స్థలానికి చేరుకున్నారు. రైతులు, రైతు సంఘం నాయకులు, వ్యాపారులతో సమావేశం ఏర్పాటు చేశారు. రైతుల ఆందోళన మేరకు వ్యాపారులు మళ్లీ మిర్చికి టెండర్ నిర్వహించడంతో ఆందోళన విరమించారు.

విద్యార్థులకు పాయసాన్ని అందిస్తున్న టీచర్లు

ముందస్తు రంజాన్ వేడుకలు

దంతాలపల్లి, ఏప్రిల్ 10: మండలంలోని దాట్ల, కుమ్మరికుంట్ల ప్రభుత్వ పాఠశాలల్లో బుధవారం రంజాన్ వేడుకలు జరుపుకున్నారు. విద్యార్థులకు పాయసాన్ని అందించారు. ఉపాధ్యాయులు క్రిష్ణయ్య, విజయ్, ప్రేమ్‌కుమార్, స్వప్న, మంజూశ్రీ, ప్రభాకర్, మాధవి, శ్రీనివాస్, మధు పాల్గొన్నారు.

నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలి

ఎంపీపీ బాలూనాయక్

మాట్లాడుతున్న ఎంపీపీ బాలూనాయక్

డోర్నకల్, ఏప్రిల్ 10: వేసవి దృష్ట్యా తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకోవాలని ఎంపీపీ ధరంసోత్ బాలూనాయక్ అన్నారు. బుధవారం ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. మిషన్ భగీరథ, వ్యవసాయశాఖ, వైద్యశాఖ, ఐసీడీఎస్, సెర్ప్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా తక్షణమే చర్యలు చేపట్టాలన్నారు. తెల్ల బండతండాలో ప్రజలు నీటి సమస్యతో బాధపడుతున్నారని తెలిపారు. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యానికి గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. వైద్య సిబ్బంది ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలన్నారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయించాలన్నారు. పశువులకు సకాలంలో వ్యాక్సిన్ ఇవ్వాలని పశువైద్యాధికారి సురేశ్ కుమార్‌కు సూచించారు. 5ఎకరాల లోపు భూమి ఉన్న రైతులకు ప్రభుత్వం రైతుబంధు ఇవ్వాలని కోరారు. ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, పీహెచ్‌సీ వైద్యాధికారిణి సద్విజ, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ అరుణ, పశువైద్యాధికారి సురేశ్‌కుమార్, చిల్కోడు స్పెషల్ ఆఫీసర్ వీరభద్రరావు, ఎంపీటీలు నున్న మల్లికార్జున్, బానోత్ శంకర్‌కోటి, అంగోత్ నీలా, ధరంసోత్ పద్మ, ఏఈవోలు అవినాశ్, చరణ్, పాల్గొన్నారు.

అమ్మ కమిటీలకు అవగాహన సదస్సులు

తొర్రూరు : మాట్లాడుతున్న ఎంపీడీవో సిలార్ సాహెబ్


నెల్లికుదురు: మాట్లాడుతున్న ఎంఈవో రాము

నెల్లికుదురు, ఏప్రిల్ 10: జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అవగాహన కార్యక్రమాలు జరిగాయి. నెల్లికుదురు మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో ఎంపీడీవో బాలరాజు, ఎంఈఓ గుగులోత్ రాము మాట్లాడారు. సర్కారు బడుల అభివృద్ధి చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేయడానికి ప్రభుత్వం సరికొత్తగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను ఏర్పాటు చేసిందని, కమిటీ అధ్యక్షురాలిగా వీవోలను నియమించిందని చెప్పారు. పాఠశాలల్లో అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ఇంజినీరింగ్ అధికారులతో పాఠశాలలను సందర్శించి గుర్తించి నివేదికలను సిద్ధం చేసినట్లు పేర్కొన్నారు. వాటి ఆధారంగా అమ్మ ఆదర్శ పాఠశాల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ అవుతాయని తెలిపారు. రిసోర్స్ పర్సన్ కందగట్ల రాకేశ్ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ నిర్వాహణ, వీధులు తదితర వాటిపై వారికి అవగాహన కల్పించారు. మండల నోడల్ అధికారి ఏ.రాందాస్, ఏపీఓ వరదయ్య, మునిగలవేడు జడ్పీ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం స్వప్న, ఎంపీఓ పార్థసారథి ఆర్‌అండ్‌బీ ఏఈ రాజు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ ఎం.సుధాకర్, సీఆర్పీలు భాస్కర్‌రావు, బీ కవిత, జే కవిత, డీ రవి, బీ వీరస్వామి, కంప్యూటర్ ఆపరేటర్ ఉపేందర్, మెసెంజర్ యాకయ్య పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి

పెద్దవంగర: మండల కేంద్రంలోని రైతు వేదికలో మండలంలోని అన్ని పాఠశాలల అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల సభ్యులు, హెచ్ఎంలు, వీవోఏలతో బుధవారం సమావేశం జరిగింది. ఎంపీడీవో బి.వేణుమాధవ్ మాట్లాడుతూ పాఠశాలల అభివృద్ధికి సమన్వయంతో పనిచేయాలన్నారు. ఎంపీవో సత్యనారాయణ, నోడల్ హెచ్ఎం శ్రీనివాస్, ఏఈ సురేష్, ఏపీఎం రమణచారి పాల్గొన్నారు.

పాఠశాలల్లో మౌలిక సౌకర్యాలకు నిధులు

తొర్రూరు: మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ప్రతినిధుల సమావేశం జరిగింది. ఎంపీడీవో సిలార్ సాహెబ్ మాట్లాడుతూ మండలంలోని 28 ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సౌకర్యాల కల్పన కోసం రూ.97లక్షల80వేల నిధులు మంజూరైనట్లు తెలిపారు. పాఠశాలల్లో అత్యవసర సౌకర్యాల గుర్తించి, నిధులు మంజూరు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఎన్ఎంవో బుచ్చయ్య, డీపీఎం నలిని, ఏపీఎం సంజీవరావు, ఏఈ అరుణ్‌తేజ, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, వీవోలు పాల్గొన్నారు.

దంతాలపల్లిలో..

దంతాలపల్లి : మండల కేంద్రంలోని జడ్పీ పాఠశాలలో బుధవారం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల చైర్మన్ల సమావేశం జరిగింది. విద్యార్థులకు మరుగుదొడ్లు, తాగునీటితో పాటు పలు అభివృద్ధి పనులు, సౌకర్యలు కల్పించేందుకు కమిటీ చైర్మన్లు, ఉపాధ్యాయులకు ఎంపీడీవో వివేక్రం, ఎంఈవో రాములు అవగాహన కల్పించారు. మండల నోడల్ అధికారి శ్రీదేవి, టీచర్లు పాల్గొన్నారు.

మక్కజొన్న రాశులతో నిండిపోయిన కేసముద్రం మార్కెట్

మక్కలతో నిండిన మార్కెట్

కేసముద్రం, ఏప్రిల్ 10: వ్యవసాయ మార్కెట్ బుధవారం మక్కజొన్నలతో నిండింది. యాసంగిలో సాగుచేసిన మక్కజొన్న పంట చేతికి వస్తుండగా రైతులు విక్రయానికి తీసుకువస్తున్నారు. అమావాస్య, ఉగాది పండుగ సందర్భంగా ఐదు రోజుల సెలవుల తర్వాత బుధవారం మార్కెట్ ప్రారంభం కాగా, 16వేల బస్తాల మక్కజొన్నలు విక్రయానికి వచ్చాయి. మక్కజొన్న క్వింటాల్‌కు గరిష్టంగా రూ.2,217, కనిష్టంగా రూ.2,067 పలికింది. రంజాన్, సాధారణ సెలవులతో కలిపి వరుసగా నాలుగు రోజులు మార్కెట్‌కు సెలవు ప్రకటించినట్లు మార్కెట్ కార్యదర్శి అమరలింగేశ్వర రావు తెలిపారు. 11, 12, 13, 14 తేదీల్లో మార్కెట్‌కు సెలవులు ఉంటాయని, ఈనెల 15న తిరిగి ప్రారంభమవుతుందని పేర్కొన్నారు.

అక్రమంగా చెరువు మట్టి తరలింపు

▪ జేసీబీ, ట్రాక్టర్లను అడ్డుకున్న యువకులు ▪ ఇటుకబట్టీల నిర్వాహకుల ఇష్టారాజ్యం

మరిపెడ, ఏప్రిల్ 10: మున్సిపాలిటీ పరిధి నల్లచెరువులోని నల్లరేగడి మట్టిని ఇటుకబట్టీల నిర్వాహకులు అక్రమంగా తరలిస్తున్నారు. ఇరిగేషన్ శాఖ అధికారులు అనుమతి ఇచ్చినట్లు తప్పుడు పత్రాలు సృష్టించి, నల్లరేగడి మట్టిని సమీపంలోని మామిడి తోటలో డంప్ చేశారు. బుధవారం చెరువులో జేసీబీతో తవ్వి ట్రాక్టర్ ట్రాలీల్లో పోసి తరలిస్తుండగా గ్రామానికి చెందిన కుల సంఘాల నాయకులు ఉడుగుల రాజు, యుగేంధర్, రమేశ్, లెనిన్ చేరుకొని అడ్డుకున్నారు. మట్టి అక్రమ తవ్వకాలపై అధికారులకు సమాచారం అందించారు. రెవెన్యూ సిబ్బంది చేరుకుని పరిశీలించారు. ఇటుకబట్టీల నిర్వాహకులు రాత్రి వేళల్లో నల్లరేగడి మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. రెవెన్యూ, మైనింగ్, ఇరిగేషన్, పోలీస్ శాఖల అధికారుల నిర్లక్ష్యం వహిస్తున్నారని మండిపడుతున్నారు. ఇటీవల విడుదలైన శ్రీరాంసాగర్ జలాలను సైతం చెరువుల్లోకి మళ్లించకుండా కుట్ర చేశారని స్థానిక రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అధికారులు వెళ్లే వరకు చెరువులో జేసీబీతో మట్టి తవ్వకాలు చేస్తుండగా, తరలించేందుకు పలు ట్రాక్టర్లు వస్తుండడం విశేషం. కలెక్టర్ వెంటనే స్పందించి చెరువులో నల్లరేగడి మట్టి తరలిస్తున్న ఇసుక బట్టీల నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

మరిపెడ నల్లచెరువులో మట్టి తవ్వకాలు

సమీపంలోని మామిడితోటలో డంప్ చేసిన నల్లరేగడి మట్టి

మేనేజర్ స్వామికి వినతిపత్రం అందజేస్తున్న ఐఎఫ్‌టీయూ నాయకులు

పారిశుధ్య కార్మికుల పనివేళలు మార్చాలి

తొర్రూరు, ఏప్రిల్ 10: మున్సిపాలిటీ పరిధిలో పారిశుధ్య పనులు చేస్తున్న సిబ్బంది పనివేళలు మార్చాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్‌టీయూ) జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మేనేజర్ కట్ట స్వామికి వినతిపత్రం అందజేశారు. ఆయన మాట్లాడుతూ ఏప్రిల్, మే నెలల్లో ఎండలు తీవ్రంగా ఉన్నందున కార్మికులు ఉదయం 4గంటల నుంచి 12 గంటల వరకే పనిచేసేలా చూడాలన్నారు. వారికి ఓఎస్ఆర్, నీడ పరికరాలు ఇవ్వాలని కోరారు. సబ్బులు, కొబ్బరి నూనె ఏడు నెలలుగా ఇవ్వడంలేదని, వాటిని వెంటనే ఇవ్వాలని, పీఎఫ్ డబ్బులను జమ చేయాలని డిమాండ్ చేశారు. ఈఎస్ఐ కార్డుల కోసం తిప్పించుకుంటున్నారని తెలిపారు. సంఘ నాయకులు వేర్పుల మహేందర్, మున్సిపాలిటీ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్, కూడలి నవీన్, పారానంది, మోహన్, గుంటుక నర్సమ్మ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న షీ టీమ్ ఎస్సై సునంద

అపరిచితులతో అప్రమత్తంగా ఉండాలి

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 10 : అపరిచితులతో మహిళలు, విద్యార్థినులు అప్రమత్తంగా ఉండాలని షీ టీమ్ ఎస్సై సునంద అన్నారు. బుధవారం మండలంలోని కంబాలపల్లి జడ్పీ స్కూల్‌లో విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఆత్మరక్షణ విద్య నేర్చుకోవాలన్నారు. చిన్నపిల్లలు గుడ్, బ్యాడ్ టచ్ గురించి తెలుసుకోవాలన్నారు. ఏదైనా సమస్య వస్తే షీ టీమ్‌ను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు. సోషల్ మీడియాలో ఫొటోలు షేర్ చేయకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. పాఠశాల, ఆఫీస్‌లో గానీ ఏవైనా సమస్యలు ఉంటే 8712656935 షీ టీమ్ నంబరుకు ఫోన్ చేయాలన్నారు. పాఠశాల ఉపాధ్యాయులు విష్ణువర్ధన్, శ్రీధర్‌రెడ్డి, ఉప్పలయ్య, శివరాణి, తిరుపతి, మల్లారెడ్డి, షీ టీమ్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రాజేశ్

తొర్రూరు, ఏప్రిల్ 10: జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిగా బసనబోయిన రాజేశ్‌యాదవ్ నియామకమయ్యారు. ఈమేరకు నియామక పత్రాన్ని జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అయ్యప్పరెడ్డి అందజేశారు. దీంతో తన నియామకానికి సహకరించిన ఎమ్మెల్యే, పార్టీ నాయకులందరికీ రాజేశ్‌యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

ఉపాధి హామీ పనులపై సమీక్షలో మాట్లాడుతున్న ఎంపీడీవో వేణుమాధవ్

ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలి

పెద్దవంగర, ఏప్రిల్ 10: వేసవిలో ఉపాధి హామీ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో బి.వేణుమాధవ్ అన్నారు. బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బందితో సమీక్షలో ఆయన మాట్లాడారు. వేసవిలో నర్సరీల్లో మొక్కల పెంపకం, ట్రేడ్ లైసెన్స్, ఉపాధి కూలీల సంఖ్య పెంచేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలన్నారు. ఎంపీవో సత్యనారాయణ, టీఏలు యాకయ్య, సురేశ్, సుమన్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

మానవ మనుగడకు మొక్కలు దోహదం

హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నను సన్మానిస్తున్న అశోక్

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 10: మొక్కలు మానవ మనుగడకు ఎంతో దోహదం చేస్తాయని ఆరోగ్యమిత్ర స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకుడు పరికి పండ్ల అశోక్ అన్నారు. బుధవారం పట్టణంలోని అడ్వకేట్ కాలనీలో ఏర్పాటు చేసిన సమావేశంలో హరితమిత్ర అవార్డు గ్రహీత దైద వెంకన్నను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ కాలుష్యం పెరిగి పోతోందని, నివారణకు ప్రతిఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. ఎన్నో ఏళ్లుగా సొంత ఖర్చుతో మొక్కలు నాటుతూ పలు అవార్డులు పొందిన దైద వెంకన్నను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఎన్ఎస్ఎస్ సత్యనారాయణ, చంద్రదేవ్, రామచంద్రయ్య పాల్గొన్నారు.

మృతురాలి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ రవీందర్‌రావు

మృతుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్సీ పరామర్శ

మహబూబాబాద్ రూరల్, ఏప్రిల్ 10 : ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు మండలంలో మృతుల కుటుంబ సభ్యులను బుధవారం పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. మండలంలోని జమాండ్లపల్లిలో డిప్యూటీ డీఎంహెచ్‌వో అంబరీష్ తల్లి, ముడుపుగల్ ఎంపీటీసీ మిట్టకంటి వెంకటరెడ్డి తల్లి, దండెం ఎల్లయ్య తల్లి అనారోగ్యంతో మృతిచెందారు. దీంతో మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, బానోత్ రవికుమార్, జేరిపోతుల వెంకన్న, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

విజ్ఞాన యాత్రకు విద్యార్థులతో వెళ్తున్న ఉపాధ్యాయులు

విజ్ఞాన యాత్రకు వెళ్లిన దంతాలపల్లి విద్యార్థులు

దంతాలపల్లి, ఏప్రిల్ 10: మండల కేంద్రంలోని జడ్పీ స్కూల్‌కు చెందిన 8, 9వ తరగతుల విద్యార్థులను బుధవారం విజ్ఞానయాత్రకు తీసుకెళ్లారు. హెచ్ఎం వేణుమాధవ్‌రెడ్డి మాట్లాడుతూ దంతాలపల్లి జడ్పీ పాఠశాల కేంద్ర ప్రభుత్వం పీఎంశ్రీ పథకానికి ఎంపికైనట్లు తెలిపారు. విద్యార్థులకు ఆదర్శమైన అభ్యాస వాతావరణాన్ని అందించేందుకు ఈ యాత్రకు తీసుకెళ్తున్నట్లు తెలిపారు.